# 82- సంతానవియోగం కలిగనవారు చేసే ఓర్పుపై పుణ్యం గలదు

عن أنس ﷺ قال: قال رسول الله ﷺ: ((ما من الناس مسلم يموت له ثلاثة من الولد لم يبلغوا الحِنث إلاّ أدخله الله بفضل رحمته إياهم))

ప్రవక్త ﷺ ఉపదేశించారని, అనస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"ఏ ముస్లిం వ్యక్తి సంతానంలోనయితే ముగ్గురు ప్రాజ్ఞులు కాక ముందే మరణిస్తారో వారి (తల్లిదండ్రుల్ని) అల్లాహ్ తన దయ, కారుణ్యంతో స్వర్గంలోకి ప్రవేశింపజాస్తాడు"**. (బుఖారి).

عن أبي هريرة ﷺ قال: قال رسول الله ﷺ: ((لايموت لأحد من المسلمين ثلاثة من الولد فتمسَّه النار إلاّ تحلّة القسم))

ప్రవక్త ﷺ సెలవిచ్చారని, అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"ఏ ముస్లిం వ్యక్తి సంతానంలోనయితే ముగ్గురు చనిపోతారో అతడు నరకానికి పోడు. ప్రమాణం నెరవేర్చడానికి తప్ప"**. (బుఖారి, ముస్లిం).

عن ابي سعيد الخدري رضي الله عنه قال: قال رسول الله ﷺ: **((أيّما امرأة مات لها ثلاثة من الولد كانوا لها حجابا من النار، قالت امرأة: واثنان؟ قال: واثنان))**

ప్రవక్త ﷺ ప్రవచించారని, అబూ సఈద్ ఖుద్రీ ﷺ ఉల్లేఖించారుః **"ఏ వ్యక్తి సంతానంలోనయితే ముగ్గురు చనిపోయారో వారు తమ తల్లి నరకంలోకి చేరకుండా అడ్డుగా ఉంటారు"**. (ఈ విషయాన్ని విని ఒక స్త్రీ) ఎవరి సంతానంలోనయితే ఇద్దరు చనిపోయారో వారికీ ఇదే వర్తిస్తుందా? అని అడిగింది. దానికి ప్రవక్త ﷺ **"ఎవరి సంతానంలోనయితే ఇద్దరు చనిపోయారో వారికి కూడా"** అని సమాధానమిచ్చారు. (బుఖారి).

## విశేషాలుః

1- సంతానాన్ని కోల్పోయినందుకు ఓర్పు వహించుట ఘనతగల విషయం.

2- సంతానం కోల్పోయినందుకు ఓర్పు వహించుట స్వర్గ ప్రవేశానికి అర్హత పొందినట్లు.

3- అల్లాహ్ కారుణ్యం చాలా గొప్పది. అతని దయ విశాలమైనది.